RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 315 | సంపుటి : 02 | శనివారం 4-10-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు,

-మిగతా 2 లో



## ఇక సిందూర్ 2.0నే..

- పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం
- ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం
- పాక్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక

న్యూఢిల్లీ - ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది

-మిగతా 2 లో



## అందరం కలసి ఉండాలన్నదే

# అలయ్ బలయ్

### కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు

- ఎక్కడో ఏదో జరిగిందని .. ఇక్కడ జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



హైదరాబాద్

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం,

-మిగతా 2 లో



## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

- తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం
- రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం
- మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు

చెన్నై

తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా

-మిగతా 2 లో



## దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

- కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి

హైదరాబాద్

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు

-మిగతా 2 లో



## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

- జీఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం
- కాంగ్రెస్ పాలనపై కెటీఆర్ విమర్శలు

హైదరాబాద్ -

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో

-మిగతా 2 లో



## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు

అమరావతి

ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని

-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెబుతాం

- కరీంనగర్, సిరిసిల్లపై బీజేపీ జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా



కరీంగనర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు గట్టిగా ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని, సిరిసిల్ల జడ్పీ పీఠం కూడా ఈసారి బీజేపీ ఖాతాలో చేరబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు జరగాలని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని సంజయ్ తెలిపారు.

-మిగతా 2 లో

## రక్షణశాఖ భూములు అప్పగించండి



- హైదరాబాద్ అభివృద్ధికి అవే కీలకం
- కంటోన్మెంట్ బకాయిలు కూడా చెల్లించండి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పొన్నం వినతి


హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,

-మిగతా 2 లో

## భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..

- వాటి ప్రసారం కోసం రష్యాలో ప్రత్యేక టెలివిజన్ ఛానెల్ ఉంది : పుతిన్



న్యూఢిల్లీ

భారత్-రష్యా మధ్య మంచి సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. రాజకీయంగా, దౌత్యపరంగా రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మాస్కోతో న్యూఢిల్లీ బంధం మరింత బలపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై రష్యా అధినేత పుతిన్ తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్స్ కు రష్యాలో భారీ ప్రజాదరణ ఉందని అన్నారు.నల్లసముద్రంలోని రిసార్ట్ నగరం సోచిలో జరిగిన చర్చా కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాలపై తన ప్రేమను చాటుకున్నారు. 'భారత దేశమే కాదు.. భారతీయ సినిమాలంటే మాకు చాలా ఇష్టం. అందుకే భారతీయ

-మిగతా 2 లో

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి తరువాయి)

విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి తరువాయి)

హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

(మొదటి తరువాయి)

కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

# ఇక సిందూర్ 2.0నే..

(మొదటి తరువాయి)

అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)



తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి తరువాయి)

జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి తరువాయి)


'కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. నిధులేమీ లేక అభివృద్ధి పనులు ఆగిపోయాయి. గ్రామాల్లో సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలా మంది అప్పులు తీరచేయలేక ఊళ్లను వదిలి నగరాలకు వలస వెళ్ళారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు బీజేపీని అధికారంలోకి తెచ్చి అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రజలంతా కసరత్తు చేస్తున్నారని అన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, తాజా మాజీ సర్పంచులు, ఉద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ వర్గాలందరికీ అన్యాయం జరిగింది. హామీలు ఇచ్చి ఒక్కటినీ అమలు చేయలేదు. మహిళలకు నెలనెలా 2500 రూపాయలు, వృద్ధులకు పెన్షన్ పెంపు, రైతులకు రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా కార్డులు ? అన్నీ మోసమే అయ్యాయి. ఈసారి ఈ వర్గాలే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పబోతున్నారని



మండిపడ్డారు. అభ్యర్థుల టిక్కెట్ల విషయంలో బీజేపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోందని సంజయ్ తెలిపారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు ఇస్తాం. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. పార్టీ పదవుల రూపంలో గౌరవం, సహాయం అందిస్తాం. కానీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కష్టపడాలి. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని సంజయ్ గుర్తుచేశారు. ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ నిధులతో రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, బోర్లు ఇవన్నీ మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లే సాధ్యమయ్యాయి. కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాలేదు. బీఆర్ఎస్ గెలిచినా పరిస్థితి మారదు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు, సిరిసిల్ల జిల్లా నాయకుడు సురేందర్ రావు సహా పలువురు నేతలు బండి సంజయ్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.

## భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..

(మొదటి తరువాయి)



సినిమాలను రాత్రి, పగలు ప్రసారం చేసేందుకు ఓ ప్రత్యేక టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నాం. బహుశా భారత సినిమాల ప్రసారానికి ప్రత్యేక టెలివిజన్ ఛానల్ ఉన్న ఏకైక దేశం రష్యానే కావొచ్చు' అని పుతిన్ వ్యాఖ్యానించారు.రష్యా-భారత్ మధ్య రాజకీయంగా, దౌత్యపరంగానే కాకుండా సాంస్కృతిక, మానవతా సంబంధాలు కూడా బలంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. తమ దేశంలో చాలా మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సినిమాల పట్ల రష్యన్లకు చాలా ఆసక్తి ఉందని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కాగా, సోవియట్ కాలం నుంచే భారతీయ సినిమాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. రాజ్ కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ తారల పేర్లు రష్యాలోని ప్రతీ ఇంట్లో వినిపిస్తాయి. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన బ్లాక్‌బస్టర్ 'డిస్కో డాన్సర్' సోవియట్ హయాంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రంగా నిలిచింది.

## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి తరువాయి)

తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రక్షణశాఖ భూములు అప్పగించండి

(మొదటి తరువాయి)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. హైదరాబాద్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి




అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. భూమి అప్పగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు. అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు.


## మేదరుల ఆరాధ్య దైవం కంకలమ్మ దేవి

# గుడికి పక్కా రోడ్డు వేయాలి

**-ప్రతాపగిరి శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,**
**-ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.**
**-మేదరి మహేంద్ర సంఘం తెలంగాణ.**

అక్షర వేదం/ హనుమకొండ
స్వయంభూ శ్రీ కంకలమ్మ - కేతేశ్వర స్వాములు కౌటాల సమీపంలోని ఎత్తైన గుట్టపై వెలసి భక్తుల కోర్కెలు తీర్చే దేవిగా విరాజిల్లుతుంది. దేవిని దర్శించుకునేందుకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారు. ప్రత్యేకంగా మేదరి కులస్తులు దూప, దీప నైవేద్యాలతో నిత్యం పూజలు చేస్తూ మొక్కులు చెల్లించి, కంకలమ్మ దేవి-కేతేశ్వర స్వాముల ఆశీస్సులు మేదరి మహేంద్రలు పొందుతూ వారి కోరికలను తీర్చుకుంటారు.తెలంగాణ,మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులు కార్తీక మాసంలో ఇక్కడ జరిగే జాతరకు విచ్చేసి కంకలమ్మ దేవి- కేతేశ్వర స్వాముల ఆశీస్సులు పొందడమే కాకుండా ఈ దేవత ఎత్తైన గుట్టపైన దట్టమైన అటవీ ప్రాంతంలో వెలిసినందువల్ల ప్రకృతి అందాలను తిలకించి పులకించిపోయే భక్తజనం ఇబ్బందులు పడకుండా దర్శనం చేసుకోవాలంటే తప్పకుండా కంకలమ్మ గుడికి పక్కా దారి వేయాలి. ఆలయ కమిటీ చైర్మెన్ సులువ కనకయ్య మరియు వారి కమిటీకి స్థానిక ప్రజా ప్రతినిధులు మేధావులు స్వచ్ఛంద సేవా కార్యకర్తలు సహకరించి ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి, భక్తజనులకు ఇబ్బంది కలుగకుండా పక్కా రోడ్డు వేసే విధంగా చూడాలి.ఎన్నో ఏళ్లుగా అంగరంగ వైభవంగా అధికార, అనధికార ఘనం యొక్క దర్శనం మధ్య జరుగుతున్న ఇట్టి జాతరను పర్యాటక పర్యాటక ప్రాంతంగా ఈ సంవత్సరం కార్తీక మాసంలో జరగబోయే జాతరకు ముందు గుర్తించాలి. దీనికి మన మేదరుల కుల ఆరాధ్య దైవమైన కంకలమ్మ దేవి గుడి అభివృద్ధికి ప్రతి మేదరి కులస్తుడు తోడ్పడాలి


ఆలయంలోని కంకలమ్మ దేవి విగ్రహం



# ఆమె 'కర్ర సాము' మహిళలకు ఆదర్శం..!

**-ఆకట్టుకున్న సంధ్యారాణి అకాడ ప్రదర్శన...**
**-విజయదశమి వేడుకల్లో ఆకర్షణగా నిలిచిన రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి కర్రసాము..!**

అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్ 03
విజయదశమి పండుగ సందర్భంగా గోదావరిఖనిలో జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అకాడ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. గత 40 సంవత్సరాలుగా వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అకాడ సాంప్రదాయ పోరాట జానపద, గ్రామీణ కళలను పరిరక్షిస్తూ, కొత్త తరానికి నేర్పిస్తూ వస్తోంది. ఈ ప్రదర్శనలో బిజేపి



రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పాల్గొని కర్రసాము చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, "ప్రాచీన యుద్ధ కళలు"కేవలం సంప్రదాయంగా కాకుండా, మహిళల ఆత్మరక్షణకు, సమాజంలో ధైర్యం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువత ఈ కళలను నేర్చుకోవడం సమయానుకూలం అని అన్నారు. ఈ అకాడలో ప్రదర్శనతో పాటు, ఆసక్తి ఉన్నవారికి యుద్ధకళల శిక్షణ కూడా అందిస్తున్నారని మాస్టర్ మచ్చ శంకర్ ను అభినందించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా, వారి ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయుక్తమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్యలతో పాటు సుమారు 70మంది మహిళలు, చిన్నపిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధాన చౌరస్తా వద్ద ఊరేగింపుగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రోత్సహించారు.

# ఖనిలో గాంధీజీకి ఘనంగా నివాళులర్పించిన వ్యాళ్ళ హరీష్ రెడ్డి

**గాంధీజీ బాటలో శాంతియుతంగా తెలంగాణ సాధించిన మహానుభావుడు కేసీఆర్...**

అక్షరవేదం /గోదావరిఖని అక్టోబర్03
మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగ సందర్భంగా గురువారం రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ అహింస మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధనకు కృషి చేశారని, గాంధీ బాటలో శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని



సాధించిన మహానుభావుడిగా కెసిఆర్ నిలిచిపోతాడని అన్నారు. స్వరాష్ట్ర తెలంగాణను పదేళ్లపాటు పాలించి రైతులు ప్రజలు సబండవర్గాలకు కెసిఆర్ తెలంగాణ 'బాపు'లా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ మాయమాటలతో అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను అరిగోశ పెడుతున్నారని బంగారు తెలంగాణకు మళ్ళీ కెసిఆర్ బాపు రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రామ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారని హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాహిద్ పాషా, అనుముల కళావతి, పర్స స్వాతి, కడమండ శ్రీహరి, వంశీకృష్ణ , పోయిల రవి, కొండ సురేష్ , అల్లి గణేష్, గొర్రె నర్సింగరావు, శంకరయ్య, కరాటే రాములు, ఉదయ్, శ్రీనివాసరావు, ఎండి మోయిన్, బొట్లపోచం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-25కు ప్రొ.డా.కళ్యాణ్ చక్రవర్తి ఎంపిక

హైదరాబాద్, అక్టోబర్ 03 (అక్షర వేదం) :
తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇంగ్లీష్ భాషలో గత 30 ఏళ్లుగా సీనియర్ లెక్చరర్ గా బహదూర్ పురాలోని కులికుతుబ్ షా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రొ. డా. కళ్యాణ్ చక్రవర్తి ఎంపిక చేసామని టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. డా.కళ్యాణ చక్రవర్తి ఎంఎ, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్లభాషలో పట్టా పొందారు. ఎన్.సీ.సీ ఆఫీసర్ గా, ఫిసికల్ డైరెక్టర్గా ఎన్నో సేవలు అందిస్తూ బెస్ట్ ఎన్.సీ.సీ ఆఫీసర్ అవార్డు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఈనెల అక్టోబర్ ఆరవ తేదీ సోమవారం మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఛాంబర్ లో ఈ అవార్డులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ప్రొ.శ్రీరామ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువా, జ్ఞాపక, పూలమాల, ప్రశంసా పత్రంతో సన్మానించి అవార్డు ప్రదానం చేస్తారన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

బచ్చన్నపేట అక్టోబర్ 03(అక్షరవేదం)
బచ్చన్నపేట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయనున్న అభ్యర్థుల నుంచి శు క్రవారం దరఖాస్తులు స్వీకరించారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి బండ కింది హరిబాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి మండల నాయకులు ఎండీ మసూద్ పర్యవేక్షణలో స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు మండలంలో జనరల్ స్థానానికి రిజర్వ్ అయిన జెడ్పిటిసి స్థానానికి ఎవరెవరు పోటీ చేయాలనుకున్నారో వారు దరఖాస్తు చేసుకుంటే, వాటిని అధిష్ఠానానికి పంపిస్తామన్నారు.అభ్యర్థుల ఎంపిక నిర్ణయం పార్టీ తీసుకుంటుందన్నారు. దాదాపు పది మందికి పైగా దరఖాస్తు చేసుకున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిటి విద్యా నాథ్, మండల నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, పంచ వెంకట్ రెడ్డి, కోడూరు మహాత్మ చారి, గుర్రపు బాలరాజు, మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా రాజయ్య,ఇజ్జగిరి రాములు, ఎడ్ల మధుసూదన్ రెడ్డి, వీరన్న, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, జిల్లా సందీప్, అంబాల ఆగయ్య, మల్లయ్య, గిద్దెల రమేష్, చల్లా సురేందర్ రెడ్డి, భైరగొని కనకయ్య గౌడ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# సందడిగా అలయ్ బలయ్

**- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా దసరా అలయ్ బలయ్ కార్యక్రమం.**

అక్షర వేదం/అక్టోబర్ 03 హైదరాబాద్
మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి , సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ ఏటా దసరా మరుసటి రోజు నిర్వహించే అలయ్ బలయ్ శుక్రవారం సందడిగా జరిగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలు నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్సీ కవిత తదితరులు పాల్గొన్నారు. సినీనటులు అక్కినేని నాగార్జున, బ్రహ్మానందం , గాయని ముగించాలి పాపులర్ సింగర్ మంగ్లీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ కళారూపాలు, ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. సిద్ధాంతాలు, రాజకీయ భావ జాలాలకు అతీతంగా అందరినీ ఏకం చేయడానికి ఈ అలయ్ బలయ్ దోహదం చేస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇరవై ఏళ్లుగా నిరాటంకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దత్తాత్రేయ , కుటుంబ సభ్యులను ప్రశంసించారు.

## సెంటినరీ కాలనీలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

అక్షర వేదం :అక్టోబర్ 03,రామగిరి
సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్ లలో శుక్రవారం దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా ఇక్కడ నిర్వహించారు. దసరా పండుగ తెల్లవారు రోజున దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ట్రాక్టర్ పై దుర్గాదేవి విగ్రహాన్ని ఉంచి క్వార్టర్ లలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాట నృత్యాలు చేశారు.గోదావరి నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో రత్నాపుర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతి రెడ్డి,సంతోష్ యాదవ్,వీరన్న,కొప్పుల రవీందర్ రావు,జక్కుల మనోహర్ రావు,బీముని సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కల్వచర్లలో బతుకమ్మ మెగా లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**- శ్రీ సాయి జ్యువెలెర్స్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతం**

అక్షర వేదం:అక్టోబర్ 03,రామగిరి.
దసరా పర్వదినం సందర్భంగా కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో,శ్రీ సాయి జ్యువెలెర్స్ గోదావరిఖని వారి సహకారంతో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు.శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో 1000 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.లక్కీ డ్రా లో బూరుగు సుమలత,చెలువూరి సరోజన, గుండా లవణ్య,రాపెల్లి రాధ,కేశెట్టి ఇందిరా, వుయ్యాల కనకమ్మ లు విజేతలుగా నిలిచారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక.గ్రామ మహిళలందరిని ఒకచోట చేర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం క్లబ్ గర్వకారణం.సమాజంలో మహిళలకు ఉత్సాహం కలిగించే కార్యక్రమాలను లయన్స్ క్లబ్ తరచుగా కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు.మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడపడుచులకు గౌరవం,ఆనందం కలిగించడం ప్రశంసనీయమని అన్నారు.క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ముందుంటుంది.మహిళల ఐక్యత,ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఈ బతుకమ్మ ఉత్సవం నిలిచిపోతుందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలెర్స్ సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చివరగా గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పెద్దలు,లయన్స్ సభ్యులు,మహిళలు భారీగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేసిన తర్వాత అందరు కలిసి జమ్మి వద్దకు బయలుదేరి ఈ వేడుకను విజయవంతం చేశారు.





## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

అక్షర వేదం అక్టోబర్ 03,రామగిరి.
తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఐటీ,ఈసీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో ఉండాలని,దుర్గామాత అనుగ్రహం ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు, ఆడపడుచులకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉండాలని దుర్గామాతను కోరుకున్నారు.



# ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో సూపర్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి



**హైదరాబాద్, అక్టోబర్ 03 (అక్షర వేదం) :** ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీజన్-4లో భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన సినీ స్టార్ విజయ్ దేవరకొండ సీజన్ తొలి ఆటలో హెూమ్ ఫ్రాంచైజీ హైదరాబాద్ బ్లాక్ హాక్స్ ఫ్రాంచైజీ సహ యజమాని దేవరకొండ తన జట్టు బ్లాక్ హాక్స్ కు ఉత్సాహాన్నిచ్చాడు. హాక్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కాలికట్ హీరోస్‌ను వరుస సెట్లలో ఓడించింది. మ్యాచ్ తర్వాత హాక్స్ స్టార్ ఆటగాడు గురు ప్రశాంత్ మాట్లాడుతూ టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించడం సంతోషకరమైనదని, జట్టు స్ఫూర్తిని నిలబెట్టిందన్నారు. విజయ్ దేవరకొండ వంటి పెద్ద స్టార్ స్టాండ్లలో తమకు మద్దతుగా ఉండటం, తన బిజీ షెడ్యూల్ నుండి సమయం వెచ్చించడం తమకు ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు.

# దుర్గామాత కు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...

**ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని పూజలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్03** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మాల్యాలపల్లిలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ బొల్లె బిక్షపతిని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**అక్షర వేదం / పరకాల : అక్టోబర్ 3** హనుమకొండ జిల్లా పరకాల మాజీ జెడ్పిటిసి బొల్లె బిక్షపతి ని కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే కోరారు. బిక్షపతి కుటుంబానికి అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. వారి వెంట పరామర్శించిన వారిలో మచ్చ రవీందర్, గురిశెట్టి చందు, నందికొండ జెపాల్ రెడ్డి, నంది కొండ ఘనపతి రెడ్డి బీముడి నాగిరెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ సీపీను కలిసిన వికలాంగుల రాష్ట్ర నాయకులు

**శుభాకాంక్షలు తెలిపిన గుత్తికొండ కిరణ్, నల్గొండ శీను.**




**అక్షర వేదం/హైదరాబాద్/ అక్టోబర్ 03,** శుక్రవారం నాడు హైదరాబాద్ సిటీ కమిషనరేట్ లో నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వి సి సజ్జనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అనంతరం 2016 వికలాంగుల చట్టంలోని కొన్ని సెక్షన్ల గురించి వారికి వివరంగా వివరించిలిసెక్షన్ 7, 91, 92, ప్రత్యేక కోర్టు, అన్ని పోలీసు స్టేషన్ లలో అనుకూలత, పోలీసు ప్రత్యేక బాధ్యతలు తదితర అంశాలపై సిటీ పోలీసు హైదరాబాద్ పరిధిలో అమలుకై తగు ఆదేశాలు ఇవ్వాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హైదరాబాద్ కమీషనర్ వి సి సజ్జనార్ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా నా వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు.రాబోయే కాలంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగుల నాయకులతో మీ యొక్క చట్టాలు గురించి హక్కుల గురించి ప్రత్యేకమైన ఒక సెమినార్ను కండక్ట్ చేద్దామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ శ్రీనివాస్ ఎంపీడీవో, జవాబు ఛానల్ సీఈఓ, కిరణ్ గుత్తికొండ టీవీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలి

**-సీఐటీయు**



**అక్షర వేదం అక్టోబర్ 03, రామగిరి** రామగుండం-టు, ఏరియాలోని ఓసిపి-త్రి ప్రాజెక్ట్ లో గురువారం రోజు సెకండ్ షిఫ్ట్ లో జరిగినటువంటి ప్రమాదానికి పూర్తి బాధ్యత యజమాన్యం వహించాలని సిఐటియు బ్రాంచ్ కమిటీ డిమాండ్ చేసింది, ప్రస్తుతము గాయపడిన ఎంజాల లక్ష్మీనారాయణ కు హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ లో తలకు ఆపరేషన్ జరిగిందని, అబ్జర్వేషన్ లో ఉన్నారని, ప్రమాదగానికి గల కారణాలను బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ తెలియజేస్తూ, ఫైర్ కోల్ ఉండడం వల్ల దాని నుండి వచ్చినటువంటి దట్టమైన పొగ పల్టీ పడిన, ప్రగతి షావెల్ వైపు వస్తుండడం, పని ప్రదేశము ఇరుకుగా ఉండడంతో సుమారు సాయంత్రం 7:00 గంటలకు పని ప్రదేశము సరిగ్గా కనిపించక పోవడం వలన, డోజర్లు అందుబాటులో లేక ఫేసు లెవల్ చేయకపోవడంతో, పని ప్రదేశంలో లైటింగ్ పూర్తిగా లేకపోవడం వల్ల మరియు కోల్ ను చాలా డీప్ నుండి తీసి లోడ్ చేస్తున్న క్రమంలో మిషన్ ట్రాక్ మూమెంట్ ఆటోమేటిగ్గా మూవ్ అవ్వడం వలన ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇట్టి సమయంలో కొంతమంది అధికారులు అతి ఉత్సాహం చూపిస్తూ, నోటికి వచ్చినట్టు గాయపడిన కార్మికుడిపై ఆరోపణలు చేయడం సరికాదని,గాయపడ్డ కార్మికుడు నవరాత్రుల్లో భాగంగా దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో ఒక పొద్దులు నిర్వహించే సమయంలో జరిగిన ఘటనను మద్యం తాగి నడపడం వల్ల జరిగిందని ప్రచారం చేయడం,కార్మికులను చులకన చేసి హేళనగా మాట్లాడడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు,భవిష్యత్తులో అధికారులు కార్మికులపై వారి యొక్క తప్పుడు ఆలోచన స్వభావాన్ని మార్చుకోకపోతే కార్మిక సంఘాలను కార్మికులందరికీ ఐక్యం చేసి తీవ్ర ఉద్యమాలకు తెరలేపాల్సి వస్తుందని,భవిష్యత్తులో ఇటువంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సీఐటీయు హెచ్చరించారు.

# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా..!

**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు...**

**-10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం**

**-నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు..!**



**అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్03** సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడంగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషమన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం..!

**అక్షరవేదం /గోదావరిఖని: అక్టోబర్ 03** జాతిపిత మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ఎస్యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు ఘనంగా జరిగాయి.





వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై గాంధీ విగ్రహనికి, శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సత్యం, అహింసా మార్గాల ద్వారానే భారత దేశానికి స్వాతంత్ర్యమును తీసుకొచ్చారని, వారి అడుగు జాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడువాలని, అదేవిధంగా భారతదేశపు రెండవ ప్రధాన మంత్రి, వినయసంపన్నుడైన మహానాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరించుకుంటున్నామని అన్నారు., "జై జవాన్ - జై కిసాన్" శాస్త్రి నినాదం: సైనికులు, రైతుల పట్ల ఆయన చూపిన గౌరవం దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చిందని, భద్రతకూ, ఆహారోత్పత్తికీ సమాన ప్రాముఖ్యత ఇచ్చారని,పాకిస్తాన్ దాడి చేసిన సమయంలో దేశానికి ధైర్యం ఇచ్చి, భారత సైన్యాన్ని విజయతీరాలకు చేర్చారని అన్నారు. అదేవిధంగా కొన్ని రాజకీయ పార్టీలు దేశ స్వాతంత్ర్య, తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమంలో పాల్గొనకుండా నేడేమో నిజమైన దేశభక్తులమంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని, అబద్దాలపై గద్దె నెక్కిన వారికిదే చివరి అవకాశమని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చూడాలన్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు ఇండ్ల ఓదెలు, కుడిదెల శివ, బంగారి శ్రీనివాస్, నారాయణ, శ్రీధర్, సందీప్, వరుణ్, దినేష్ లతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరిపెడలో ఘనంగా రవణదహన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్. రామచంద్రు నాయక్**

**అక్షర వేదం/ మరిపెడ, ఎం.పి.డి.ఓ కార్యాలయం:-అక్టోబర్ 3.** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎం.పీ.డి.ఓ కార్యాలయం ప్రాంగణంలో దసరా సందర్భంగా రవణదహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ లిడాక్టర్.రామచంద్రు నాయక్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆయన ముందుగా దుర్గామాత, జమ్మి చెట్లకు ప్రత్యేక పూజలు చేసి, దసరా పర్వదినం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. తర్వాత సభను ఉద్దేశించి మాట్లాడుతూ, "దసరా పండుగ శుభం పైచేయి సాధించే సంకేతం. రామాయణంలో శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి ధర్మం గెలుపొందిన రోజు ఇదే. మనమందరం చెడును వదిలి మంచి









మార్గంలో నడవాలని, సమాజంలో సత్యం, ధర్మం, న్యాయం స్థిరపడేలా కృషి చేయాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా రవణదహనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆకాశంలో పటాకుల కాంతులు వెలిగిపోతుండగా, స్థానిక ప్రజలు ఉత్సాహంగా హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**- 108 మంది మహిళలతో కుంకుమార్చన పూజ..పులిహోర దాతగా సమ్మి గౌడ్ చిలువేరు**



**అక్షర వేదం /గ్రామం ఉప్పరపల్లి – కేసముద్రం మండలం:-అక్టోబర్ 3 .**
కేసముద్రం మండలం ఉప్పర పల్లి గ్రామంలో 11 సంవత్సరాలుగాలి అమ్మవారిని ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నటువంటి క్రమంలో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఆహ్వానంమేరకు 60 మంది కమిటీ సభ్యుల తో కలిసి దూర్గామాత దేవి కుంకుమార్చన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్..అదేవిధంగా అమ్మవారి వద్ద ప్రతీ సంవత్సరం గ్రామం లో ప్రతీ ఇంటికి అందేలా పులిహోర దాతగా మాటిచ్చి ఇచ్చిన మాట ప్రకారం వ్యవహారిస్తున్నారు..కుంకుమార్చన పూజ అనంతరం సమ్మిగౌడ్ చేతుల మీదుగా లక్కీ డ్రా తియ్యగా విజేతలుగా నిలిచిన నల్లగొండ కవిత,ఆవుల వరమ్మ, సోమ అశ్వినిలకు చీరలు అందజేయగా, జెనిగల మనీషా కి వెండి కాయిన్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ దుర్గామాత తల్లి 108 మంది అక్కా,చెల్లెళ్ళతో కూడిన కుంకుమార్చన ప్రత్యేక పూజలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాత కు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామాన్ని, గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం ఏదో ఒక రూపంలో మాకు దాతగా అండగా నిలుస్తూ మా ఆహ్వానం మేరకు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు..వీరితో ఈ సంవత్సరం పాటు ఏర్పుల సునీతా – కుమారస్వామి దంపతులు కుంకుమ అర్చన పూజ ధాత గా నిలిచారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీజుల సందీప్,ప్రశాంత్,రాజు, రంజిత్,నవీన్,యశ్వంత్,స్వామి,రమేష్,రాకేష్, వెంకట్ రెడ్డి,యాకన్న, రవిశంకర్,జేషి,రాణా ప్రతాప్,యాకన్నా, సంతోష్,యాకాంబరం, నరేష్,మధుకర్, మోహన్,శ్రీనాథ్,నవీన్, శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ పండుగ లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



**అక్షర వేదం/ వనపర్తి:**
వనపర్తి మండలం అప్పాయి పల్లె కీర్యా తాండలో బాధ్య నాయక్ వారి పిలుపు మేరకు పోచమ్మ పండుగ కార్యక్రమంలో ప్రత్యేక పూజలో పాల్గొని తాండ రైతన్నలకు పసిడిసిరులు పండి, ప్రజలు సుఖ ,సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,నందిమల్ల రాము, భాస్కర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతీ పండుగల విశిష్టతను చాటిన దసరా సంబరాలు





**-పురానాపూల్ వద్ద ఛత్రపతి శివాజీ వేషధారికి సన్మానం నిర్వహించిన మాజీ కార్పొరేటర్లు ముఖేషిసింగ్, మిత్రకృష్ణ, సీమోల్లంఘన్ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు**

**-జియాగూడలో దసరా ఉత్సవ నిర్వాహకులకు మొమెంటో అందజేసిన ధార్మిక ఉత్సవ సమితి చైర్మన్ కాంతిలాల్, అధ్యక్షుడు శివకుమార్ యాదవ్, భాజపా నేతలు సత్యనారాయణ**

**-దసరా సమ్మేళనంలో పాల్గొన్న జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ తదితరులు**

**-సంబరాల్లో పాల్గొన్న సంఘ సేవకులు రాజేందర్ ప్రసాద్ జైస్వాల్-పురానాపూల్ మూసీ ఒడ్డున రావణ దహనం**



**హైదరాబాద్, అక్టోబర్ 03 (అక్షర వేదం) :**
దసరా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అర్ధరాత్రి వరకూ కొనసాగాయి. వేడుకల్లో భాగంగా జియాగూడ డోర్ బస్తీలోని వీర్ శైవ్ కక్కయ్ సమాజ్ ఆధ్వర్యంలో భారతమాత, ఛత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్, భగత్సాంగ్, హనుమంతుడు, బసవేశ్వర మహారాజ్ తదితర వేషధారణలతో గుర్రాలు, భగీలపై జియాగూడ నుంచి పురానాపూల్ వరకు మహాశోభాయాత్ర నిర్వహించారు. పురానాపూల్ మూసీనది ఒడ్డున సీమోల్లంఘన్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా మిలాప్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జియాగూడ కార్పొరేటర్లు బోహిని దర్శన్, లాల్సింగ్, మాజీ కార్పొరేటర్లు మిత్రకృష్ణ, ముఖేష్ సింగ్, పరమేశ్వరీసింగ్, సంఘ సేవకులు రాజేందర్ ప్రసాద్ జైస్వాల్, సదానందంగుప్తా, కాలియా పహిల్వాన్, కుల్సుంపురా సీఐ సునీల్, సీమోల్లంఘన్ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు జితేందర్సింగ్ తదితరులు పాల్గొని ఉత్సవ నిర్వాహకులకు, మహనీయుల వేషధారణలతో సందర్శకులను అలరించిన కళాకారులను సన్మానించారు. అనంతరం వేలాది మంది సందర్శకుల సమక్షంలో రావణ దహనం ఘట్టం నిర్వహించారు. జియాగూడ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జియాగూడ కేశవస్వామినగర్ లో జరిగిన దసరా సంబరాల్లో ఆ సంస్థ చైర్మన్ ఎం.కాంతిలాల్, అధ్యక్షుడు బి.శివకుమార్ యాదవ్ నేతృత్వంలో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రావణ దహనం నిర్వహించారు. అనంతరం ఉత్సవాల నిర్వాహకులకు, ఉత్తమ విద్యార్థులకు, క్రీడాకారులకు మొమెంటోలు బహూకరించారు. ఈ వేడుకల్లో భాజపా నేతలు ఎం.సత్యనారాయణ, జె.లక్ష్మీనారాయణ, కిషనామా, రాము, రమేష్ యాదవ్, మెట్టుపల్లి వెంకటేశ్, జి.నర్సింగా రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం రావాలన్న గాంధీ కలలకు నేటి పాలకులు తూట్లు..!

**గాంధేయ మార్గంలోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్03**
గ్రామస్వరాజ్యం రావాలన్న గాంధీ మహాత్ముని కలలకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారనీ, మహత్ముని అహింస మార్గంలో కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం గోదావరిఖని లోనీ గాంధీ మహాత్ముని విగ్రహానికి బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం కావాలని కోరుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో నేడు గ్రామాల్లోని రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని అన్నారు. నేటి పాలకుల తీరుతో గాంధీ మహాత్ముని ఆత్మ గోశిస్తుందని అన్నారు. గాంధీ మహాత్ముని అహింసా మార్గం ద్వారా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, కేసీఆర్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణ వైపు అడుగులు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మారుతి, అచ్చే వేణు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, సట్టి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, ఇరుగురాళ్ల శ్రావన్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, యాసర్ల తిమ్మెతి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో చెత్తకు నిప్పు తప్పిన ముప్పు

**- ఆందోళనకు గురైన స్థానికులు**
**- అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది**




**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి అక్టోబర్ 03:**
రామగుండం నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురంలో నిర్లక్ష్యం వలన చెత్తకు నిప్పు అంటుకోవడంతో మరోసారి ప్రమాదానికి దారితీసింది. చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో వేయరాదన్న నియమం ఉన్నప్పటికీ, కొందరు పట్టించుకోకుండా డివిజన్ పరిధిలోనే చెత్తను వదిలేస్తున్నారు. ఇదే అవకాశాన్ని అదునుగాక ఉపయోగించుకున్న కొందరు ఆగంతకులు ఆ చెత్తకు నిప్పు పెట్టడం ద్వారా పరిసర ప్రాంతాల్లో ప్రజలను భయాందోళనకు గురి చేశారు.చెత్త మంటలతో పొగలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఆర్ఎఫ్‌సిఎల్ అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేశారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తలెత్తలేదు.ఈ ఘటన మరోసారి స్పష్టంగా చూపించింది – పట్టణంలో చెత్త పారవేయడంలో నిర్లక్ష్యం ఎంతటి ముప్పుకు దారితీస్తుందో. పర్యావరణ కాలుష్యం మాత్రమే కాకుండా, ఇటువంటి అగ్ని ప్రమాదాలు ప్రాణాలు, ఆస్తులను కూడా హానిచేయవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సివిల్స్ సాధించడమే లక్ష్యం



**అక్షర వేదం అక్టోబర్ 3 రామగిరి**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 505 మార్కులతో స్టేట్ 35వ ర్యాంకు సాధించి డి.ఎస్.పి పోస్టుకు ఎంపికైన కుమారి గుడెల్లి సృజన ను శుక్రవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఘనంగా సన్మానించారు. రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-1 ఉపరితల గని నందు జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుడేల్లి రాజేశం, రాణి దంపతుల కుమార్తె సృజనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సృజనను స్ఫూర్తిగా తీసుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కుమారి సృజన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం కేవలం గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారానే సాధ్యమవుతుందని, అందుకు తగిన ప్రణాళిక ప్రకారం చదివి ముందుకెళ్లాలని, ఒక లక్ష్యం ఉన్నప్పుడు దానికి తగిన విధంగా మన ప్రాదాన్యత ను నిర్ణయించుకోవాలని, అప్పుడే లక్ష్యసాధన సులభం అవుతుందని, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు.కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, ఏరియా సేవా సమితి సంయుక్త కార్యదర్శి బి.అరుణ తదితరులు ఉన్నారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి 18 గేట్ల ద్వారా నీటి విడుదల



**అక్షర వేదం ప్రతినిది:పెద్దపల్లి అక్టోబర్ 03:**
పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద ప్రస్తుతం నీటి మట్టం 147.74 మీటర్లు ఉండగా, పూర్తి స్థాయి సామర్థ్యం 148.00 మీటర్లుగా ఉంది. ఇదే సమయంలో ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నిల్వ 19.4530 టీఎంసీలుగా నమోదైంది.ప్రాజెక్టులోకి ప్రవేశిస్తున్న మొత్తం నీటి ప్రవాహం 2,44,475 క్యూసెక్కులు. ఇందులో ఎస్ఆర్ఎస్పీ ద్వారా 1,25,000 క్యూసెక్కులు చేరగా, కడెం ప్రాజెక్టు నుంచి ప్రవాహం లేకపోవడం గమనార్హం. క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి 1,19,475 క్యూసెక్కులు చేరుతున్నాయి.ఇదే సమయంలో ప్రాజెక్టు నుంచి వెలువడుతున్న మొత్తం నీటి ప్రవాహం 2,29,031 క్యూసెక్కులు. వీటిలో హైదరాబాద్ మున్సిపల్ వాటర్ సప్లై (HMWS)కి 275 క్యూసెక్కులు నీరు విడుదల అవుతుండగా, ఎన్టీపీసీ, గూడెం పీహెచ్, వేమ్నూర్ పీహెచ్, నంది పీహెచ్, రామగుండం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లకు ఈ సమయానికి నీటి సరఫరా జరగడం లేదు.ప్రధానంగా గేట్ల ద్వారా 2,28,756 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 62 గేట్లలో 18 గేట్లు తెరిచి ఉండడంతో దిగువకు నీటి విడుదల కొనసాగుతుంది.

## నూతన జేసీబి వాహనాన్ని నడిపి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి



**అక్షరవేదం వనపర్తి :**
వనపర్తి మండలం పెద్ద తాండకి చెందిన కిషన్ నాయక్ రాములు నాయక్ వారి నూతన జే సి బి వాహనాన్ని నడిపి శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిడి శ్రీధర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అత్యంత ఘనంగా ముగిసిన దేవినవరాత్రి వేడుకలు..

**కురవి యూత్ ఆధ్వర్యంలో కురవి మండలకేంద్రంలోని రథసేవ స్థలంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి..**



**అక్షర వేదం/కురవి మండల కేంద్రం:- అక్టోబర్ 3.**
నిమజ్జనోత్సవానికి బయలుదేరుతున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, అజయ్ గౌడ్...అత్యంత ఘనంగా, భారీగా వైభవోపేతంగా, భక్తిపూర్వక వాతావరణంలో ఉత్సవాలు, కార్యక్రమాలు నిర్వహించిన ఉత్సవ కమిటీ కన్వీనర్, కురవి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్ కుమార్ స్వామి కి, ఉత్సవకమిటీ బాధ్యులకు అభినందనలు తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..భవిష్యత్తు లోనూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామ అభివృద్ధిలోనూ, ప్రజాసమస్యల పరిష్కారం లోనూ మీదైనా పాత్ర ను పోషించాలని కురవి యువత బాధ్యులను, సభ్యులను కోరిన సిహెచ్ శ్రీనివాస్... ఈ..కార్యక్రమంలో ఉత్సవకమిటీ కన్వీనర్, కురవి మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్ కుమార్ తోపాటు, బిఆర్ఎస్ నాయకులు అజయ్ గౌడ్, వీరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు



**అక్షర వేదం, మంచిర్యాల్, అక్టోబర్ 3**
నస్పూర్ కలెక్టరేట్ రోడ్ లోని హౌసింగ్ సొసైటీ కాలనీలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు గురువారం రాత్రి వరకు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి, పొన్న మల్లయ్య, కస్తూరి నాగేశ్వర్,నాగుల గోపాల్ లేదన్న శ్రావణి.. సునీల్ దంపతులు జమ్మి చెట్టుకు మంత్రోచ్ఛారణల మధ్యన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరస్పరం జమ్మి ఆకును పంచుకుంటూ ఆనందోత్సాహాల మధ్యన పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూఅలాయి బలాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు, మహిళలు తిరుపతి రెడ్డి, రాజమౌళి,ఊషన్న,కృష్ణ గోపాల్, సునీత,అరుణ,స్వప్న,ఆండాలమ్మ, పుష్ప , పూజారి సాయి మృదుల్ ,మహిళలు , కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఎం .బి.బి. ఎస్ లో. గోల్డ్ మెడల్ సాధించిన గడియారం అక్షయ తండ్రి శ్రీహర్ లను కమిటీ అధ్యక్షులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసే అభినందించారు.

## హృదయపూర్వక శుభాకాంక్షలు

**అక్షర వేదం/బీల్యానాయక్ తండ ,కాంపెల్లి:-అక్టోబర్ 3.**



"భీల్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కాంపల్లి గ్రామానికి చెందిన భీల్యా నాయక్ కుమార్తె సరోజినీ దేవి కుమార్తె, సమృద్ధి భవిష్యత్తును కోరుకుంటూ వేసిన కృషి ఫలించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏ.ఎస్.ఓ) గా సెక్రటేరియట్‌లో నియమితులయ్యారు. ఈ గొప్ప విజయాన్ని తండా ప్రజలు గర్వంతో స్వాగతిస్తూ, ఆమె కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తండా తరఫున ఆమెను అభినందిస్తూ, భవిష్యత్ విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారిని భక్తితో ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయి.

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**అక్షర వేదం ప్రతినిధి: పెద్దపల్లి అక్టోబర్ 3:**
అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు, పురోహితులు కాండూరి వాసయ్య, గురుమూర్తి, సంతోష్ లు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ – "శరన్నవరాత్రులు పవిత్రమైన పండుగ. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని . వేడుకున్నట్లు, అన్ని వర్గాల ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు లభించి మంచి జరగాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కొమ్మిడి వెంకట్రాంరెడ్డి, గరిగంటి కుమార్ బాబు, వడ్లకొండ ఎల్లస్వామి, కర్రే కుమార్, మాచర్ల అశోక్, గుర్రం శివ, కర్రే రమేష్, మద్దెల రాజేశం, కొండపల్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు. పురోహితులు కాండూరి వాసయ్య, గురుమూర్తి సంతోష్ శాస్త్రోక్త పూజలు నిర్వహించారు.

## దసరా సంబరాల్లో విషాదం

**- డీజే ట్రాలీ కిందపడి బాలుడు మృతి..**



**అక్షర వేదం/కొల్లాపూరం గ్రామం,గూడురు మండలం:-అక్టోబర్ 3.**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో దసరా పండగ రోజు డీజే ట్రాలీ కిందపడి నాలుగేళ్ల బాలుడు జశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. దసరా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన డీజే వద్ద డాన్స్ చేస్తున్నప్పుడు ఈ విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు గమనించి తల్లిదండ్రులకు తెలియజేయడంతో, బాలుడిని మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకులపై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు

**- చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం సీఐ శశిధర్ రెడ్డి**




**అక్షర వేదం,మందమర్రి,అక్టోబర్ 3**
మంచిర్యాల జిల్లా,మందమర్రి,పాల చెట్టు ఏరియాలో జరిగిన సంఘటనలో ఇద్దరు యువకులపై కొంత మంది యువకులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.సీఐ మాట్లాడుతూ... అక్టోబర్ 02 గురువారం రాత్రి 8 గంటలకు పాల చెట్టు ఏరియాలో ఉన్న పచ్చిక రవితేజ, బండ రాకేష్ అనే యువకులపై, మందమర్రి విద్యానగర్ కు చెందిన కొందరు యువకులు ఆటోలో వచ్చి, యూటర్న్ చేసుకునే సమయం లో బైక్ మీద ఆ రోడ్డు వెంబడి వస్తున్నా ఇద్దరు యువకులు ఆటోకు అడ్డు రాగా చిన్న పాటి విషయానికి అక్కడ ఘర్షణకు దారి తీసింది. తాగిన మైకంలో ఉన్న యువకులందరూ కలిసి బాధితులపై చేతులతో, కర్రలతో, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో పచ్చిక రవితేజ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడిచేసిన నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. నిందితుల వివరాలు తెలుపుతూ. జిల్లపల్లి ఆకాష్ ఏ బన్నీ, కోట మహేష్, రెండ్ల శ్రీకాంత్, దానబోయిన నవీన్ కుమార్, పులి సతీష్,

## ఘనంగా దసరా వేడుకలు



**అక్షర వేదం, మంచిర్యాల, అక్టోబర్ 03**
మంచిర్యాల పట్టణంలో విజయదశమి సందర్భంగా మంచిర్యాలలోని విశ్వనాథ్ ఆలయంలో అమ్మవారి పూజ చేసి రథాన్ని ప్రారంభించి అక్కడి నుండి ఊరేగింపుగా మంచిర్యాల గోదావరి తీరాన గల గౌతమేశ్వర ఆలయం ప్రాంగణంలో జమ్మి చెట్టు వద్ద శమీ పూజా చేసిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ ,ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల శైలెఖ్య -చరణ్ అనంతరం గౌతమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎం.పి.డి.ఓ కార్యాలయం లో దసరా ఉత్సవాలలో పాల్గొననున్నారు.



**అక్షర వేదం/మరిపెడ మండలం ఎం.పి.డి.ఓ కార్యాలయం:-అక్టోబర్ 3.**
మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దసరా ఉత్సవాలు నేడు సాయంత్రం 5:30 గంటలకు వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొననున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరుకానున్నారు. ఈ ఉత్సవాలు మరిపెడ ప్రాంత ప్రజలకు సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని అందించనున్నాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు హాజరు కాగలరు.
ఇట్లు,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీల సత్తా ఏందో చూపెట్టాలి.



**అక్షర వేదం/మహబూబాబాద్, గంగారాం :- అక్టోబర్ 3.**
గంగారం జడ్పీటీసీ బరిలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. సేవాలాల్ వెంకన్న నాయక్ ..అన్ని జనరల్ సీట్లలో లంబాడీల అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీల సత్తా ఏందో చూపెట్టాలి గెలుపు ముఖ్యం కాదు, ప్రధాన పార్టీలని ఓడించడం ముఖ్యం లంబాడిలు ఐక్యం కండి రాష్ట్రమంతటా లంబాడీలు జనరల్ సీట్లలో పోటీకి సిద్ధం అవ్వండి

## వైభవంగా దుర్గామాత నిమజ్జన శోభ యాత్ర

**- వందలాదిగా కదిలి వచ్చిన భక్తజనం**



**అక్షర వేదం, మందమర్రి, సెప్టెంబర్ 3**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ ఏరియాలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాలు ,ఎంతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రజల ఆశలను, ఆశయాలకు ఎలాంటి ఆటంకాలు సంభవించకుండా.. చల్లగా చూడాలంటూ.. భక్తులు కోరిన కోరికలు తీర్చాలంటూ.. తొమ్మిది రోజులు, తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చి, భక్తులందరినీ అలరించి, ఎంతో వైభవంగా పూజలందుకొని, నేడు నిమజ్జనానికి బయలుదేరిన అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమంలో.. పట్టణానికి చెందిన వందలాది మంది భక్తులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి అక్టోబర్ 03:** విజయదశమి వేడుకలను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి విజయాలు చేకూరాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు గావించి ప్రజలందరూ సుఖసంతో ఉండాలని వేడుకున్నారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ, విజయదశమి పండుగ చెడుపై మంచికి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. "పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో ఎల్లప్పుడూ ముందుండి కృషి చేయాలి. పోలీసుల అంకితభావం, సేవాభావం వలన కమిషనరేట్ గౌరవం మరింత పెరుగుతుంది" అని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు . సమాజంలో చెడును పారద్రోలడం కోసం పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వాహనాల పూజ నిర్వహించి, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మంచిర్యాల్ డీసీపీ ఏ. భాస్కర్ (ఐపీఎస్), పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామనమూర్తి, సంపత్, సిసి హరీష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాలకుల నిర్లక్ష్యంతోనే బీసీలకు అన్యాయం

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**



**అక్షర వేదం,హైదరాబాద్:** అనేక సంవత్సరాలుగా దేశంలో ఉన్న పాలకుల నిర్లక్ష్యంతోనే బీసీలకు అన్యాయం జరుగుతుందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. పాలకులు మారుతున్న దేశంలోని అత్యధిక జనాభా ఉన్న బీసీల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లకిడికపూల్ లోని సామ్రాట్ కాంప్లెక్స్ లో దసరా పండుగ రోజున నూతనంగా ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ కార్యాలయాన్ని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కుందారం గణేష్ చారి హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలానే దేశం రాష్ట్రంలో బీసీలకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన సంఘం అధ్యక్షులు శ్యామ్ కుర్మా, విద్యార్థి కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు మణి మంజరి, అక్కినపల్లి శ్రీనివాస్ చారి, సదానందం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలపై గుర్తు తెలియని జంతువు దాడి



**అక్షర వేదం/ మంథని, అక్టోబర్ 3:** మంథని మండలం గాజులపల్లి గ్రామంలో గురువారం రోజు అర్ధరాత్రి సమయంలో గంగుల కనకయ్య గొర్ల మందపై గుర్తుతెలియని జంతువు మందపై దాడి చేయడంతో 9 గొర్రె పిల్లలను చంపేయడం జరిగిందన్నాడు. ఆ గొర్రెల కాపరి నిరుపేద కుటుంబానికి వ్యక్తి తనకి ఉన్న 50 గోర్లతో తన కుటుంబన్ని పోసిస్తు జీవనం గడుపుతున్నాడు. గొర్రె పిల్లలు పెద్దయ్యాక వాటిని తన కుటుంబం పోషణకు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ సంఘటనతో తీవ్ర మనో వేదన వ్యక్తం చేస్తున్నాడు. కావున ప్రభుత్వం తన కుటుంబన్ని ఆదుకొని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయాలనీ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు..

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలని మంత్రికి వినతి



**అక్షర వేదం/మంథని,అక్టోబర్3:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల పాఠశాల,కళాశాలలో పార్ట్ టైం,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బోధన, బోధనేతరులకు గత మూడు నెలలుగా ప్రభుత్వం నుండి జీతాలు రాకుండా వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు విడుదల చేయాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజనిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వికలాంగుల,మైనార్టీ,వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి చరవాణి ద్వారా తెలిపారు అనంతరం మంత్రి స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ గురుకులాలలో పనిచేస్తున్న పార్ట్ టైం,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బోధన, బోధనేతరుల వివరాలు తమకు పంపమని వారికి వీలైనంత త్వరగా జీతాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి దార మధు కృతజ్ఞతలు తెలిపారు..

## అన్ని రకాల వ్యాధులకు ఉచిత ఆపరేషన్ లు



**అక్షర వేదం/మంథని,అక్టోబర్ 3:** లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు,లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా అక్టోబర్ 6వ తేది సోమవారం రోజున చేయడం జరుగుతుంది. క్యాన్సర్, థైరాయిడ్, గుండె, మెదడు,లివర్, కిడ్నీ,కళ్ళు,ముక్కు,చెవి, నరాలకు సంబంధించినవి, రొమ్ముగడ్డలు,చీము, గడ్డలు,హెర్నియా, సెల్లులైటిస్ ,హైడ్రోసీల్, పిత్తాశయం,ఫిస్టులా,పైల్స్,ఫిషర్,కొవ్వు గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన మొత్తం శరీరంలోని అన్ని అవయవాలకు ఆపరేషన్లు ఉచితంగానిర్వహించబడును. ఉచిత భోజన వసతులు కల్పిస్తామన్నారు. పైన పేర్కొనబడిన వ్యాధులతో బాధపడేవారు వెంట తీసుకరావాల్సినవి 3 ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్ లు,3 కలర్ ఫోటోలు,రేషన్ కార్డ్ తీసుకరాగలరు. వ్యాధి తీవ్రతను బట్టి రెండు,మూడు రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవడం జరుగుతుంది. వివరాలకు 9652664118 లో సంప్రదించాలని వారు తెలిపారు..

## ఉప్పరపల్లి గ్రామంలో రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ చిలువేరు



**అక్షర వేదం /ఉప్పెరపల్లి గ్రామం,కేసముద్రం మండలం:-అక్టోబర్ 3 .** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా యువత గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ఈ ఉత్సవాలలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ...చెడు సంహారం పై మంచి సాధించి రాక్షస సంహారాన్ని చేదించి నరకాసురుణ్ణి వదించినటువంటి ఈ దసరా ఉత్సవాలకు ఉప్పరపల్లి యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు నన్ను ఆహ్వానించి మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు..

ఈ కార్యక్రమంలో...గ్రామ పెద్దలు బండారు దయాకర్,తండ వెంకన్న, పలుస వెంకన్న,పోలేపాక ఉప్పలయ్య, చింత నాగేశ్వర్ రావు,రమేష్,యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ మాత గా అమ్మవారి దర్శనం





**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ అక్టోబర్ 3:** కనకదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ముందు దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన మండపంలో శుక్ర వారం రోజున దుర్గమాత గా అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున అమ్మవారిని దుర్గామాత గా అలంకరించి, వేద పండితులైన గడియారం సత్యనారాయణ శర్మ , మంత్రోచ్ఛానలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి వోడి బియ్యం సమర్పించారు. అనేకమంది భక్తులు దర్శించుకుని, అమ్మవారి కృపా కటాక్షాలకు కలగాలని వేడుకున్నారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**అక్షర వేదం /మహాముత్తారం అక్టోబర్ 03:** మహాముత్తారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పోలం శ్రీశైలం, పోలం రాజశేఖర్ టీచర్ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. గ్రామానికి సంబంధించిన యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారిని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకోని ఉద్యోగాలు సాధించాలని వారు తెలిపారు. తమ గ్రామ పిల్లలు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రికి వినతిపత్రం



**అక్షర వేదం/మహాముత్తారం అక్టోబర్03:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకాని మరియు లంబాడీ సామాజిక వర్గాలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు రాష్ట్ర నేతకాని యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు మరియు ఎల్ హెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రూబిన్ నాయక్ వినతి పత్రం అందజేశారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలించిన చోట తమ సామాజిక వర్గాలకు టికెట్లు ఇచ్చి సహకరించాలని వారు మంత్రిని కోరారు.

## జనతా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్షర వేదం /మహాముత్తారం అక్టోబర్03** మహాముత్తారం మండల కేంద్రంలో జనతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యారం టోర్నమెంట్ విజయవంతం కావడంతో యువకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనతా యూత్ ఆధ్వర్యంలో తమ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు యువత చెడు వ్యసనాలకు బానిసై పెడదారి పడుతున్న క్రమంలో జనతా యూత్ సభ్యులు ఆదర్శవంతమైన పనులు చేస్తూ మండల స్థాయి క్యారం టోర్నమెంట్ నిర్వహించి విజయవంతం చేసినందుకు కాలనీవాసులు వారిని అభినందించారు.



# కొత్త ఇంటికి సమంత..



## -"కొత్త ప్రయాణం" అంటూ పోస్ట్.. -ఫ్యాన్స్‌లో అనేక సందేహాలు

దసరా పండగ సందర్భంగా తన అభిమానులకు ఓ స్పెషల్ అప్డేట్‌ను ఇచ్చింది సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. "కొత్త ప్రయాణం" అంటూ సోషల్ మీడియాలో ఓ ఫోటోను షేర్ చేసిన ఆమె, మళ్లీ ఒక్కసారిగా ఫ్యాన్స్‌లో, నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తించారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి వార్తలు మీడియాలో హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో, "కొత్త ప్రయాణం" అనే మాట మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే సమంత పోస్ట్ చేసిన "కొత్త ప్రయాణం" అనే విషయం పెళ్లికి సంబంధించినది కాదు. కొత్త ఇంటికి షిఫ్ట్ అయిన క్రమంలో ఈ కామెంట్ చేసింది. ఇక కొత్త ఇంటి ఫోటోను ఆమె స్వయంగా షేర్ చేసింది. ఇంటి గోడపై " SAM అనే లోగోను స్టైలిష్‌గా ఏర్పాటు చేయగా, అదే ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇది హైదరాబాద్‌లోని ? లేక ముంబయిలోనా? అన్నది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు, సమంత మధ్య గత కొంతకాలంగా సన్నిహిత సంబంధం ఉందని ప్రచారం సాగుతోంది. వీరిద్దరూ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్' సిరీస్‌ల్లో కలిసి పని చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి పలు ఈవెంట్లకు హాజరై మీడియా కంట పడుతున్నారు. దీంతో సమంత త్వరలో రెండో వివాహం చేసుకోనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆమె కొత్త ఇంటికి షిఫ్ట్ కావడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది. అయితే దీనిపై సమంత నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఇక సినిమాల పరంగా చూస్తే, సమంత ప్రస్తుతం రెండు ప్రాజెక్టులపై పని చేస్తోంది. ఒక్కటి పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న "రక్త్ బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్‌డమ్", మరొకటి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం". ప్రస్తుతం ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. అభిమానులు చాలా కాలంగా సమంతను పెద్ద తెరపై మళ్లీ చూడాలనుకుంటుండగా, ఈ సినిమాల విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "కొత్త ఇంటి లోగోతో, కొత్త జీవితం వైపు అడుగులు వేస్తున్న సామ్.. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనున్నారా?" అనే ఉత్కంఠతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# నానితో సినిమాకు క్లాప్ కొట్టిన ఓజి దర్శకుడు సుజిత్


ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.



# శ్రీముఖి అందాలకు ఫిదా అవ్వాల్సిందే..

## ట్రెడిషనల్ లుక్‌లో ఎంతబాగుందో..

శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చి, తన మాటతీరు, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ. ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్ని పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా బ్లూ కలర్ పరికిణిలో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.




# రాజు గారి గది 4 కూడా వచ్చేస్తోంది..

## అయితే ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో అంటే..!

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తైన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# మీసాల పిల్లా.. నీ ముక్కు మీద కోపం తగ్గాలే పిల్లా..



అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. అనిల్ రావిపూడి దర్శకుడు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాతలు. సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఆల్బమ్‌ని స్పెషల్ కాన్సెప్ట్‌గా డిజైన్ చేయడం విశేషం. 'మీసాల పిల్లా.. నీ ముక్కు మీద కోపం కొంచెం తగ్గాలే పిల్లా..' అంటూ ఈ పాట సాగింది. లెజెండరీ గాయకుడు ఉదిత్ నారాయణ్ పాటను ఆలపించారు. నాస్టాల్జియా, మెలొడీ కలగలుపుగా వస్తున్న ఈ పాట అందరికీ నచ్చుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: శ్రీమతి అర్చన, నిర్మాణం: షైన్‌స్క్రీన్స్ అండ్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్.